# ఘనంగా సీఎం జగన్ జన్మదినం

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

- రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- సేవా కార్యక్రమాలతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు
- వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు, కాపు భారతి, ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు, మాజీ ఎమ్మెల్యే విశ్వ


రాయదుర్గ: రక్తదానం చేస్తున్న కాపు భారతి, కాపు ప్రవీణ్‌రెడ్డి. (చిత్రంలో) ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


ఉరవకొండ: సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డికి కేక్ తినిపిస్తున్న యువజన విభాగం జోనల్ ఛైర్మన్ ప్రణయ్‌రెడ్డి

**రాయదుర్గం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. రాయదుర్గం పట్టణంలో విప్ దంపతులు కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి, తనయుడు కాపు ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక వినాయక సర్కిల్ వద్ద వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలీబాష, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌టీ సిద్దప్ప, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ ఏ శివప్ప, మాజీ కన్వీనర్ ముస్తాక్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పొరాళ్ల శివ, కౌన్సిలర్లు, ఇన్‌చార్జులు, కో–ఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులతో కలసి కేక్‌కట్ చేశారు అక్కడి నుండి ఏరియా ఆస్పత్రి వద్దకు చేరుకుని రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ కాపు భారతి, తనయుడు కాపు ప్రవీణ్ రెడ్డి రక్తదానం చేశారు. అనంతరం రోగులకు పాలు, పండ్లు, బెడ్డుపాటు అన్నదానం నిర్వహించారు. విప్ నివాసానికి మెప్మా మహిళలు వేలాదిగా తరలివచ్చి సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

**ఏపీఐఐసీ చైర్మన్ నివాసం వద్ద సంబరాలు**

పట్టణంలోని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే అన్నదానం చేపట్టారు.

**రాయదుర్గం(డి హీరేహాళ్):** డి హీరేహాళ్ మండల కేంద్రంలో జగన్ జన్మదిన వేడకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, సర్పంచులు, ఎంపీటీసీ, పార్టీ ముఖ్య నాయకులు, కార్య

## సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

**ఉరవకొండ:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమనినియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలో జరిగిన సీఎం జన్మదిన వేడుకల్లో ఆయనతోపాటు యువజన విభాగం పార్టీ జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి హాజరయ్యారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి పెద్దఎత్తున .ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి, ప్రణయ్‌రెడ్డి అధ్వర్యంలో పార్టీ శ్రేణులు దివగంత మహనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ మైనార్టీ నాయకులు పామిడి నూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినభారీ కేక్‌ను పార్టీ నాయకులతో కలసి మాజీ ఎమ్మెల్యే కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే పరమాధిగా పనిచేస్తున్న ఏకైక సీఎం ముఖ్యమంత్రి జగన్ అన్నారు. మరోసారి జగనన్నే సీఎం చేసుకోవడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌లు గోవిందు, వెంకటేష్, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజులు పాల్గొన్నారు.

**కూడేరు:** ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కూడేరులో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నేతలు ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, మండల కో ఆప్షన్ సభ్యుడు సర్దార్‌వలి, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జిల్లా, మండల నేతలు పాల్గొన్నారు.

**విడపనకల్లు:** మండలంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కరణం పుష్పావతి, మాజీ సర్పంచు భీంరెడ్డి, సర్పంచు సుశీల,ఎంపీటీసీ ఓబుళేసు, కరణం భీంరెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బి.సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

**వజ్రకరూరు:** మండలంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమలపాడు వెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బెళుగుప్ప:** మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు త్రిలోక్‌రెడ్డి, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

కర్తలు పాల్గొన్నారు.

**కణేకల్లు:** మండలంలో సీఎం వైఎ్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా చేపట్టారు. వైఎస్సార్ కార్యక్రమంలో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

**రాయదుర్గం రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మండలంలోని మెచ్చిరి, టి.వీరాపురం , వేపరాల క్రాస్ , 74 ఉడేగోళం క్రాస్‌లో కేక్ కట్ చేశారు.

**బొమ్మనహాళ్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మోహన్‌రెడ్డి, మధు, సతీష్‌కుమార్‌రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**గుమ్మఘట్ట:** మండల వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, ఎంపీపీ భవాని, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మళ్లీ జగనే సీఎం..**

**కళ్యాణదుర్గం:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కావడం ఖాయమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, ఎంపీపీ మారుతమ్మ, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కాంతమ్మ, బిక్కి నాగలక్ష్మి, భట్టువానిపల్లి ఆంజినేయులు, షేక్షావలి, అఫ్జల్, బిక్కిహరి, జోసెఫ్ కిశోర్, గోళ్ల మోహన్‌రెడ్డి, అర్చన, హేమ తదితరులు కేక్ కట్ చేశారు. అదేవిధంగా పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బోయ తిప్పేస్వామి, ఎల్ఎం మోహన్‌రెడ్డి, జితేంద్రగౌడ్ తదితరులులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కంబదూరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ బాలరాజు, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

**శెట్టూరు:** సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించుచారు. మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, జేఏసీ కన్వీనర్ తిమ్మరాజు, మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, క్రిస్టియన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మసముద్రం:** మండల వ్యాప్తంగా గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ బసవరా, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, జిన్నా ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కుందుర్పి:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఈ.రాము ,సర్పంచ్ మారుతేశ్వరీ, ఎంపీటీసీ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణదుర్గం పార్టీ కార్యాలయంలో ..


శెట్టూరు: కేక్ కట్‌చేస్తున్న దృశ్యం


కంబదూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బ్రహ్మసముద్రం: కేక్ కట్ చేస్తున్న నాయకులు


కూడేరు: ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న, ప్రణయ్ రెడ్డి


విడపనకల్లు మండలం గడేకల్లులో..


వజ్రకరూరులో కేక్ కట్‌చేస్తున్న నాయకులు


బెళుగుప్పలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం


కళ్యాణదుర్గం: కేక్ కట్ చేస్తున్న జితేంద్ర గౌడ్, ఎల్ఎం మోహన్‌రెడ్డి


ఉరవకొండ: ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


రాయదుర్గం: వినాయక సర్కిల్‌లో పార్టీ నేతలతో కలసి కేక్‌కట్ చేస్తున్న కాపు దంపతులు


రాయదుర్గం: ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం


కణేకల్లు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బొమ్మనహాళ్: ఉద్దేహాళ్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం


గుమ్మఘట్ట మండలం గొల్లపల్లిలో..


రాయదుర్గం: విప్ నివాసం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న మెప్మా మహిళలు


కుందుర్పి: కేక్ కట్ చేస్తున్న నాయకులు

## క్లుప్తంగా

### మాలధారులకు అన్నదానం


మాలాధారులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్:** మండలంలోని ఉద్దేహాళ్‌లో అయ్యప్ప మాలధారులకు దాతలు గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి చిత్రపటాలతో పాటు పదిమెట్లను ప్రత్యేకంగా అలకరించి విశేష పూజలు చేశారు. దాతలు విశ్వనాథ్‌రెడ్డి, వంశీనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు.

### డీఎస్సీ-98 ఉద్యోగుల సంబరాలు

**రాయదుర్గం:** డీఎస్సీ-98 ద్వారా ఉద్యోగాల్లో కొలువుదీరన ఉపాధ్యాయులు గురువారం సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వినాయక సర్కిల్ వద్ద విప్ కాపు రామచంద్రారెడ్డితో కలసి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తమ బతుకుల్లో జగన్ వెలుగులు నింపారంటూ ఆనందం వ్యక్తం చేశారు.

### ఎంపీ నిధులతో శ్మశాన వాటిక అభివృద్ధి


పూర్తయిన బ్రాహ్మణ శ్మశాన వాటిక

**కళ్యాణదుర్గం:** అనంతపురం ఎంపీ తలారి రంగయ్య (ఎంపీ ల్యాడ్స్) నిధులతో కళ్యాణదుర్గంలోని బ్రాహ్మణ శ్మశాన వాటిక అన్ని సౌకర్యాలకు రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా గురువారం బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పూర్తయిన శ్మశాన వాటిక పనులపై విలేకరులకు వివరించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో కళ్యాణదుర్గంలోని శ్మశాన వాటికలో స్నానపు గదులు, బోరు బావి, మోటర్, విద్యుత్ లైన్, రేకుల షెడ్డు వంటి వాటి కోసం రూ.8 లక్షలతో సౌకర్యాలను ఏర్పాటు చేశారన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు హుండీ కానుకల లెక్కింపు

**కళ్యాణదుర్గం రూరల్:** పట్టణ పరిధిలోని అక్కమాంబ దేవస్థానంలో హుండీ కానుకలను శుక్రవారం దేవదాయశాఖ అధికారులు, కమిటీ ఆధ్వర్యంలో లెక్కిస్తామని కమిటీ చైర్మన్ రాము గురువారం తెలిపారు. ఒంటిమిద్ది, కురాకులతోట, దేవాదుల కొండ గ్రామస్తులతోపాటు అక్కమాంబ దేవత భక్తులు హాజరు కావాలన్నారు.

### ఘనంగా కనకదాస జయంతి


బోనాలతో కనకదాస చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

**కుందుర్పి:** మండలంలోని తెనగల్లు గ్రామంలో గురువారం కనకదాస జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కనకదాస చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి వందలాది మంది కురుబలు బోనాలు మోస్తూ తప్పెట్లు, మేళతాళాలు, గొరవయ్యల నృత్య ప్రదర్శనల నడుమ ఊరేగించారు. వివిధ గ్రామాల నుంచి కురుబ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### ఆంజనేయస్వామి రథోత్సవం రేపు

**గుమ్మఘట్ట:** మండలంలోని 75 వీరాపురంలో శనివారం ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు గురువారం తెలిపారు. అలాగే 24వ తేదీ స్వామిని ముత్యాలపల్లకిలో ఊరేగిస్తామన్నారు.

### హోటల్‌లో కుంగిన నేల

- ఐదుగురికి తీవ్రగాయాలు



చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని ఓ టిఫెన్ హోటల్‌లో వంట చేస్తున్న ఏరియాలో నేల కుంగి ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అభిరుచి హోటల్‌లో రామాంజనేయులు, గీత, మారెన్న, తిప్పేష్ వంట చేస్తుండగా నేల ఒక్కసారిగా కుంగి పెద్ద గోతి ఏర్పడింది. ఘటనలో వంట చేస్తున్న నలుగురూ పడ్డారు. వారిని కాపాడేందుకు ప్రయత్నించిన మరో వ్యక్తి సిద్దన్న కూడా గాయపడ్డాడు. క్షతగాత్రులను రాయదురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సిద్ధ చేయి తీవ్రంగా దెబ్బతినడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి సిఫార్సు చేశారు. ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్వచ్ఛ ‘రాయదుర్గం’ సాధిద్దాం

**రాయదుర్గం:** రాష్ట్రంలోనే రాయదుర్గంను స్వచ్ఛతలో మేటిగా నిలుపుదామంటూ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సీఎం జగన్ జన్మదినం పురస్కరించుకుని చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, వైస్ చైర్మెన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డితో కలసి పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అందజేసే మూనిఫాం, ఆయిల్, గ్లౌజ్, చెప్పులు, సబ్బులు ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొంత ఖర్చులతో వారందరికీ విప్ కాపు దంపతులు దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌టీ సిద్దప్ప, జెడ్పీటీసీ మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు, పలు వార్డుల ఇన్‌చార్జులు, కో–ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### నివాళి

**గుమ్మఘట్ట:** మండలంలోని ఆర్.కొత్తపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఈశ్వరరెడ్డి తల్లి నాగమ్మ(82) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గురువారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, నాయకులు హరినాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి,దయానందరెడ్డి పాల్గొన్నారు.

### బడ్జెట్, సాధారణ సమావేశం రేపు

**రాయదుర్గంటౌన్:** పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశంతోపాటు బడ్జెట్ ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. 2023–24 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, సవరించిన బడ్జెట్ అంచనాలతోపాటు 2024–25 సంవత్సరానికి ప్రవేశపెట్టే బడ్జెట్ అంచనాలపై చర్చిస్తామన్నారు. కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, విభాగాల వారిగా అధికారులు హాజరు కావాలన్నారు.

### మెరుగైన సేవలందించడమే లక్ష్యం

**వజ్రకరూరు:** ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే ఏడీసీసీ బ్యాంకు, సహకార పరపతి సంఘం లక్ష్యమని వజ్రకరూరు పీఏసీఏస్ అధ్యక్షుడు సుదీర్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఏడీసీసీ బ్యాంకులో ఆర్థిక సాక్షరతపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఎంపీపీ ర మావత్‌దేవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, చాబాల సర్పంచు మల్లెల జగదీష్, వైద్యనాథరెడ్డి, సీఈఓ సురేష్ పాల్గొన్నారు.

### ఆర్‌వైఎస్ఎల్ టోర్నీ ప్రారంభం

**రాయదుర్గం:** పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో గురువారం సీఎం జగన్ జన్మదినం పురష్కరించుకుని విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు కాపు ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌వైఎస్ఎల్ మెగా టోర్నీని అట్టహాసంగా ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో ప్రవీణ్‌రెడ్డి పాల్గొని క్రీడాకారుల్లో ఉత్తేజం నింపారు. కాపు బ్యాటింగ్ ఆడి టోర్నీ ప్రారంభించారు. ఆర్గనైజర్లు ఓబ నాగరాజు, బషీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యతోనే పేదరికం దూరం


రాయదుర్గం: కేజీబీవీలో విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

**సాక్షి నెట్‌వర్క్:** పేదరికాన్ని శాశ్వతంగా తరిమికొట్టే సత్తవిద్యకు మాత్రమే ఉందని, అందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. గురువారం సీఎం జగన్ జన్మదినం పురష్కరించుకుని రాయదుర్గం పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం విప్ కాపు మాట్లాడారు.. విద్యార్థులు మరోమైలురాయి చేరేలా సీఎం జగన్ డిజిల్ విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు హయాంలో విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాశాడన్నారు. అలాంటి వ్యవస్థను రూపుమాపేలా కృషి చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా ఇప్పటికే జగనన్న అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుక, గోరుముద్ద, నాడు–నేడు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ లాంటి కార్యక్రమాలకు దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.54,910 కోట్లు ఖర్చుచేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ మాత్రమేనని గర్వంగా చెప్పారు. ప్రస్తుతం 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అందజేసిన ఒక్కో ట్యాబ్ ఖరీదు రూ.16,500అని, బైజూస్ కంటెంట్ చేర్చేందుకు మరో రూ.15,500ను ప్రభుత్వం ఖర్చుచేసిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ కొంతెం దేవరాజు, హౌసింగ్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, ఎంఈఓ నాగమణి, ఎంఈఓ–2 వెంకటనారాయణ, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గొల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వతరగతి విద్యార్థులకు విప్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అదేవిధంగా బొమ్మనహాళ్, కణేకల్లు, డీహిరేహాళ్, కళ్యాణదుర్గం, కంబదూరు, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కుందుర్పి, ఉరవకొండ, కూడేరు, బెళుగుప్ప, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ట్యాబులు పంపిణీ చేశారు.